ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దౌత్యపరమైన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో, బంగారం, ఇతర విలువైన లోహాలపై దిగుమతి సుంకాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

2. తమిళనాడు అసెంబ్లీలో సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని TVK ప్రభుత్వం విశ్వాస పరీక్షలో విజయం సాధించింది.

3. ఆల్ ఇండియా NR కాంగ్రెస్ నేత ఎన్. రంగస్వామి ఈరోజు పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఐదోసారి ప్రమాణ స్వీకారం చేశారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు రాయ్‌పూర్‌లో జరగనున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.

--------------------------------

**GOVT. IMPORT DUTY GOLD**

దౌత్యపరమైన ఉద్రిక్తతలు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో, బంగారం, ఇతర విలువైన లోహాలపై దిగుమతి సుంకాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సవరించిన ధరలు ఈరోజు నుండే అమలులోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. బంగారం, వెండిపై 5 శాతం, ప్లాటినంపై 5.4 శాతం దిగుమతి సుంకం విధించింది.

పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభ పరిస్థితుల దృష్ట్యా, దేశ ఆర్థిక స్థితిని కాపాడేందుకు ప్రజలు బంగారం కొనుగోళ్లను సాధ్యమైనంతవరకు నివారించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

ఇంతకుముందు విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థపై భారాన్ని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

**NSD**

-------------------------

**EARLY-TN-FLOOR TEST**

తమిళనాడు అసెంబ్లీలో సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (TVK) ప్రభుత్వం విశ్వాస పరీక్షలో విజయం సాధించింది. ఈ బలపరీక్షలో ప్రభుత్వానికి మద్దతుగా 144 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. వ్యతిరేకంగా 22 మంది ఎమ్మెల్యేలు ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఈ విజయంతో తమిళనాడు శాసనసభలో విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం తన మెజారిటీని నిరూపించుకుంది.

**NSD**

-------------------------

**DAY-NEET CBI (RAJ.)**

నీట్ పరీక్షా పత్రాల లీక్ ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు CBI బృందం జైపూర్ చేరుకుంది. రాజస్థాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ SOG అదుపులోకి తీసుకున్న పలువురిని సిబిఐ అధికారులు విచారించారు. మరోవైపు, ఈ దర్యాప్తులో భాగంగా సీకర్, దాని పరిసర ప్రాంతాల్లో SOG వందలాది మందిని విచారించింది. కేసు మూలాలను వెలికితీసేందుకు సిబిఐ, రాజస్థాన్ పోలీసులు సమన్వయంతో దర్యాప్తును ముమ్మరం చేశారు.

**NSD**

-------------------------

**PM- CONVOY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలి దేశీయ పర్యటనల సమయంలో తన కాన్వాయ్ పరిమాణాన్ని గణనీయంగా తగ్గించారు. అయితే, స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ నిబంధనల ప్రకారం అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లను మాత్రం యథావిధిగా కొనసాగిస్తున్నారు. ప్రధానమంత్రి

ఇటీవలి గుజరాత్, అస్సాం పర్యటనల సమయంలో వాహనాల సంఖ్యను తగ్గించే నిర్ణయాన్ని అమలు చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో దిగుమతి చేసుకునే ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించాలని, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను అవలంబించాలని ప్రధానమంత్రి దేశ ప్రజలకు చేసిన ఏడు విజ్ఞప్తులకు అనుగుణంగా ఈ చర్య తీసుకున్నారు.

కాన్వాయ్ పరిమాణం తగ్గించినప్పటికీ, ప్రధానమంత్రి భద్రతకు సంబంధించి ఎటువంటి రాజీ పడలేదు. ఎస్పీజీ ప్రోటోకాల్స్ ప్రకారం అవసరమైన అన్ని కీలక భద్రతా విభాగాలు యథావిధిగా ఉన్నాయి. సాధ్యమైన చోటల్లా తన కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాలను చేర్చాలని ప్రధానమంత్రి అధికారులను ఆదేశించారు.

**NSD**

**--------------------------**

**SHAH- CONVOY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన కాన్వాయ్‌ని సగానికి పైగా తగ్గించుకున్నారు. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఆర్థిక స్థిరత్వాన్ని సాధించాలని, అలాగే పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను అనుసరించాలని ప్రధానమంత్రి దేశ ప్రజలకు చేసిన ఏడు విజ్ఞప్తులలో ఇది ఒకటి. ఇంధన పొదుపు ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడంతో పాటు, పర్యావరణ సుస్థిరతను పెంపొందించే లక్ష్యంతో హోం మంత్రి తన వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించారు.

ప్రధానమంత్రి స్వయంగా తన కాన్వాయ్‌ను తగ్గించుకుని ఆదర్శంగా నిలవగా, ఇప్పుడు కేంద్ర హోం మంత్రి కూడా అదే బాటలో నడిచి ఈ పొదుపు చర్యను అమలు చేస్తున్నారు.

**NSD**

**--------------------------**

**RANGASAMY SWORN**

ఆల్ ఇండియా NR కాంగ్రెస్ నేత ఎన్. రంగస్వామి ఈరోజు పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఐదోసారి ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ నివాస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాశనాథన్ ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు.

**S/B - RANGASAMY**

రంగస్వామితో పాటు పార్టీకి చెందిన మల్లాడి కృష్ణారావు, బీజేపీకి చెందిన ఎ. నమశ్శివాయం కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వి.పి. రామలింగం, ఇతర ఉన్నతాధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**NSD**

---------------------------

**PM SANSKRIT SUBHASHITAM**

1998లో ఇదే రోజున భారత్ నిర్వహించిన అణు పరీక్షలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్మరించుకున్నారు. ఆ అణు పరీక్షలు దేశ అచంచలమైన సంకల్పాన్ని - ప్రపంచానికి చాటిచెప్పాయని ప్రధానమంత్రి సామాజిక మాద్యమ పోస్టులో పేర్కొన్నారు. పోఖ్రాన్ అణు పరీక్షలు భారతదేశ ఆత్మవిశ్వాసానికి, దృఢ నిశ్చయానికి నిదర్శనమని అన్నారు. ఆ పరీక్షల తర్వాత ప్రపంచ దేశాలన్నీ భారతదేశంపై తీవ్రమైన ఒత్తిడిని తీసుకువచ్చాయని గుర్తు చేశారు. ఎంతటి ఒత్తిడులు ఎదురైనప్పటికీ, ఏ శక్తి కూడా భారతదేశాన్ని లొంగదీసుకోలేదని ఆనాటి పరీక్షల ద్వారా నిరూపితమైందని మోదీ స్పష్టం చేశారు.

**NSD**

---------------------------

**INDONESIA FM- BRICS**

ఇండోనేషియా విదేశాంగ మంత్రి సుగియోనో భారత్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు న్యూ ఢిల్లీ చేరుకున్నారు. రేపటి నుండి ప్రారంభం కానున్న బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు వచ్చారు. ఈ సమావేశానికి భారత విదేశాంగ

శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అధ్యక్షత వహిస్తారు. బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు, భాగస్వామ్య దేశాల ప్రతినిధి బృందాల అధిపతులు ఈ సమావేశంలో పాల్గొంటారు. వీరంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలుస్తారు. ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల విదేశాంగ మంత్రులు పరస్పర ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకుంటారు.

**NSD**

-------------------------

**EAM- CHILE FM**

భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు ఉదయం చిలీ విదేశాంగ మంత్రి ఫ్రాన్సిస్కో పెరెజ్ మాకెన్నాతో సమావేశమయ్యారు. మార్కెట్లను విస్తరించడం, వనరుల సేకరణను పెంచడం, ప్రాధాన్యత కలిగిన వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించడమే కాకుండా, సేవా రంగాన్ని బలోపేతం చేయడంపై చర్చించామని జైశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. రేపటి నుండి ప్రారంభం కానున్న రెండు రోజుల బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు చిలీ విదేశాంగ మంత్రి భారత్‌కు వచ్చారు.

**NSD**

-------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు రాయ్‌పూర్‌లో జరగనున్న మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న రాత్రి అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టు - సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 82 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో గుజరాత్ టైటాన్స్ - పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

**NSD**

-------------------------

**IMD - WEATHER**

రాజస్తాన్ లో ఈరోజు తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ  రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుజరాత్, మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్‌లలో రేపటి వరకు

వడగాల్పులు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. దేశంలోని ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఈరోజు ఉరుములతో కూడిన వడగళ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, ఛత్తీస్‌గఢ్, తూర్పు ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ పంజాబ్‌లలో ఉరుములు, మెరుపులు కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. జమ్మూ కాశ్మీర్, లక్షద్వీప్, తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో కూడా ఇటువంటి పరిస్థితులే ఉంటాయని తెలిపింది.

**NSD**

**-------------------------**

**MEA-MANSAROVAR**

కైలాస మానస సరోవర యాత్రకు వెళ్లాలనుకునే ఆసక్తి గల భక్తులు ఈ నెల 19వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కోరింది. ఈ యాత్రకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవడానికి, రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి దరఖాస్తుదారులు అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించవచ్చు.

**NSD**

**-------------------------**

**GAURAV DP-1 13/05/2026**

**PM- CONVOY**

Prime Minister Narendra Modi has significantly reduced the size of his convoy during recent domestic visits while retaining all essential security arrangements mandated under the Special Protection Group (SPG) protocols. According to sources, the reduction in the number of vehicles in the Prime Minister's convoy was implemented during his recent visits to Gujarat and Assam. The move comes in line with the Prime Minister's seven appeals to citizens to contribute towards economic resilience by reducing dependence on imported fuel and adopting environmentally sustainable alternatives amidst West Asia crisis. Sources further added that

while the convoy size was reduced, all critical security components continued to remain in place to ensure the Prime Minister's safety. Prime Minister Modi has also directed the officials to include Electric Vehicles in his convoy wherever feasible, without making any new purchases.

**Ankit/ Anand 1040 hrs**

**GAURAV :: MADHVI DP-I 13.05.2026**

**RANGASAMY SWORN**

All India NR Congress leader N. Rangasamy was sworn in as the Chief Minister of Puducherry today for a record fifth term. At a ceremony held at the Lok Nivas, Puducherry Lieutenant Governor K. Kailashnathan administered the oath of office and secrecy. Malladi Krishna Rao of the All India NR Congress and A. Namassivayam of BJP were also sworn in as Ministers at the ceremony. Among those present were BJP National President Nitin Nabin, BJP National General Secretary(Organisation) B. L. Santhosh, State BJP President V. P. Ramalingam, officials and party leaders.

**BIBIN S NATH/ PUDUCHERRY / MAIL/ 1015 HRS**

**ANKIT DP-I 13.05.2026**

**PM SANSKRIT SUBHASHITAM**

Prime Minister Narendra Modi today recalled the nuclear tests conducted by India on this day in 1998. Sharing Sanskrit Subhashitam in a social media post, the Prime Minister said that the nuclear tests revealed the unwavering resolve of the country. Mr Modi said that after the tests, the entire world brought pressure to bear on India, but the country demonstrated that no power can bend India.

**<><>BHANU/SAMARTH/0948 HRS**

**TRIPTI MP-I 13-05-2026**

**MEA-MANSAROVAR**

The Ministry of External Affairs has urged people interested in undertaking the Kailash Manasarovar Yatra to apply before the 19th of this month, as registrations will close soon. Applicants can get further details and register through the official website, kmy.gov.in.

**PRIYA/0808**

**TRIPTI MP-I 13.05.2026**
**GOVT. IMPORT DUTY GOLD**

The Government has increased the Import duty on gold and other precious metals, which will be effected from today. In a statement, the Ministry of Finance said that Gold and Silver findings will attract 5 per cent duty while platinum findings will attract 5.4 per cent duty. Furthermore precious metal spent catalyst is set at 4.35 per cent, subject to the fulfilment of compliance criteria. Earlier Prime Minister Narendra Modi had appealed the citizens to avoid purchasing gold amid the ongoing West Asia crisis. **<><>SAMARTH/0725**

**GAURAV DP-I 13.05.2026**
**INDONESIA FM- BRICS**
Indonesian Foreign Minister Sugiono arrived at the Indira Gandhi International Airport in New Delhi early this morning. He is visiting India to participate in the two-day BRICS Foreign Ministers' Meeting starting tomorrow. The meeting will be chaired by External Affairs Minister Dr S Jaishankar. BRICS Foreign Ministers and Heads of Delegation from Member and Partner Countries will participate in the meeting. They will also call on Prime Minister Narendra Modi. During the meeting, the Foreign Ministers of BRICS Member Countries will exchange views on global and regional issues of mutual interest.

**AMAN/1114 HRS**

**GAURAV 13.05.2026**
**DAY-NEET CBI (RAJ.)**

The CBI team arrived in Jaipur to probe the alleged leak of the NEET examination paper and questioned around two dozen people who were rounded up by the Special Operations Group (SOG) of Rajasthan Police. Meanwhile, hundreds of people have been questioned by SOG in Sikar and nearby areas as part of the investigation.

**DWIVEDI/RAJASTHAN/MAIL/1058 HRS**

**TRIPTI MP-I 13.05.2026**
**IMD - WEATHER**
The India Meteorological Department (IMD) has issued a red colour warning for heat wave conditions over Rajasthan for today. Heat wave

conditions are also expected over Gujarat, Maharashtra, and West Madhya Pradesh till tomorrow. The Weather Agency has forecast hot and humid weather over Coastal Karnataka for the day.

The Met Department also predicted heavy to very heavy rainfall over the North Eastern parts of the country, Andaman and Nicobar Islands, today.

Thunderstorms accompanied by hailstorms are expected over Himachal Pradesh and Uttarakhand today. IMD further predicted thunderstorms accompanied by lightning and gusty winds over Delhi, Chandigarh, Haryana, Chhattisgarh, East Uttar Pradesh, Jharkhand, and Punjab for the day. Similar weather conditions are expected over Jammu and Kashmir, Lakshadweep, Coastal Andhra Pradesh, Kerala, Mahe, Odisha, Tamil Nadu, Puducherry and Karaikal.

**SAMARTH/0658**

**GAURAV DP-1 13.05.2026**

**EAM- CHILE FM**

External Affairs Minister Dr S Jaishankar today met Minister of Foreign Affairs of Chile Francisco Pérez Mackenna, this morning. In a social media post, he said that both sides held discussions on strengthening bilateral cooperation to diversify markets and sourcing and to promote the export of priority items and facilitate the services economy. They agreed to work closely in plurilateral and multilateral formats. He is visiting India to participate in the two-day BRICS Foreign Ministers’ Meeting starting tomorrow. The meeting will be chaired by External Affairs Minister Dr S Jaishankar. BRICS Foreign Ministers and Heads of Delegation from Member and Partner Countries will participate in the meeting. They will also call on Prime Minister Narendra Modi. During the meeting, the Foreign Ministers of BRICS Member Countries will exchange views on global and regional issues of mutual interest.

**<><>AMAN/ANAND/1133 HRS**

**GAURAV DP-1 13.05.2026**

**SHAH- CONVOY**

Following Prime Minsiter Narendra Modi's appeal, Union Home Minister Amit Shah downsized his convoy, reducing it to less than half. The

move comes in line with the Prime Minister's seven appeals to citizens to contribute towards economic resilience by reducing dependence on imported fuel and adopting environmentally sustainable alternatives amidst West Asia crisis.

**<><>AMAN/1138 HRS**

**GAURAV DP-1 13/05/2026**

**EARLY-TN-FLOOR TEST**

In Tamil Nadu, the C. Joseph Vijay-led Tamilaga Vettri Kazhagam (TVK) government won the floor test in the Tamil Nadu Assembly, with 144 MLAs voting in favour. Meanwhile, 22 MLAs voted against the confidence motion, and five abstained.

**PTI/1200**